

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్
సోమవారం 20 అక్టోబర్ 2025 పేజీలు 9

## సామాజిక సేవ కార్యక్రమాల్లో స్వర్ణకారులు తమ వంతు పాత్ర పోషించాలి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 19) సామాజిక సేవా కార్యక్రమాలలో స్వర్ణకారులు తమ వంతు పాత్ర పోషించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన జంగా చారి ఆదివారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వసుపుల జంగయ్య తో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ని హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జంగా చారిని ఎమ్మెల్యే పూలమాలలు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులవృత్తులకు ప్రభుత్వం ప్రత్యేక పథకాలు రూపొందించి తోడ్పాటు అందిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రఘు రాములు, వెంకట్ రెడ్డి, పాలాది శ్రీను, రూపేష్, స్వర్ణకారుల సంఘం ప్రధాన కార్యదర్శి సంతోషాచారి, శివ చారి, శ్రీనివాసాచారి తదితరులున్నారు.

# శంషాబాద్‌లో కాంగ్రెస్‌కి భారీ షాక్

- కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎంపీపీ ఎల్లయ్య, పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ చంద్రశేఖర్
- తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే



శంషాబాద్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 19) : శంషాబాద్ మండలో కాంగ్రెస్ పార్టీకి గట్టి పట్టున్న నాయకులు ఉమ్మడి రాష్ట్ర మాజీ మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్, శంషాబాద్ మండల మాజీ ఎంపీపీ, పెద్ద షాపూర్ మాజీ ఎంపీటీసీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ చేక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ ఇతర మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు సొసైటీ డైరెక్టర్లు తదితర ఐదు వందల మంది అనుచర గణంతో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆద్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దీంతో శంషాబాద్ కాంగ్రెస్ పార్టీలో భారీ కుదుపని చెప్పాలి. ఈ సందర్భంగా చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ మాట్లాడుతూ... మిగతా 2లో








సూర్య
2
సోమవారం
20 అక్టోబర్

# కడ్తాల్ నూతన తహసీల్దార్‌గా జయశ్రీ



కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 19): కడ్తాల్ మండల తహసీల్దార్‌గా పనిచేసిన ముంతాజ్ బేగం చేవేల్ల డిఏఓగా బదిలీపై వెళ్ళగా ఆమె స్థానంలో హైద్రాబాద్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న జయశ్రీ కడ్తాల్ మండలానికి బదిలీపై వచ్చారు. ఈమేరకు కడ్తాల్ నూతన తహసీల్దార్‌గా జయశ్రీని కేటాయిస్తూ ఉన్నతాధికారులు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

# న్యూ మధురాపురి కాలనీలో నూతన కార్యవర్గం ఎన్నిక

- "కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.. చిగిరింత పారిజాత నరసింహారెడ్డి" - "న్యూ మధురాపురి కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని హామీ"



బాలాపూర్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 19):బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని న్యూ మధురాపురి కాలనీలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కాలనీలో ఉన్నా సమస్యల పరిష్కారానికి తాను తన వంతు కృషి చేస్తానని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి హామీ ఇచ్చారు.

ఆదివారం నాడు కాలనీకి ఇటీవల ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు పారిజాత నరసింహారెడ్డిని కలిసి, కాలనీలో ఎదురవుతున్న ట్రంక్ లైన్, ప్యాచ్ వర్క్ వంటి ముఖ్య సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చ జరిగింది.అదేవిధంగా కాలనీ అసోసియేషన్ తరపున పారిజాత నరసింహారెడ్డికి దీపావళి శుభాకాంక్షలు తెలిపి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..కాలనీ ప్రజల సమస్యలు నా దృష్టికి వస్తే, వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తాను. అభివృద్ధి పనుల కోసం మీతో కలిసి కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు.కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు పెరుమాళ్ళ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. పారిజాత నరసింహారెడ్డి హామీతో కాలనీ వాసుల్లో విశ్వాసం పెరిగిందని, త్వరలో సమస్యల పరిష్కారం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బీసీల హక్కులకోసం గల్లీలో కాదు డిల్లీలో పోరాటం చెయ్యాలి...!

-బిసిల పట్ల చిత్తశుద్ధి ఉంటే బి జే పి పార్టీ ఎం పి లు, ఎమ్మెల్యేలు రాజీనామా లు చేయండి...? - బిసిల హక్కుల కోసం డిల్లీలోనీ జంతర్ మంతర్ వద్ద బి సి ల గళం వినిపించాలి.. - ఏఐఎస్ఎఫ్. జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( అక్టోబర్: 19): గతంలో స్వరాష్ట్ర సాధన కోసం తెలంగాణ అంటే పోరాటాల గడ్డ అని నిరూపించే సమయం ఆసన్నమైందని ఆకాష్ నాయక్ అన్నారు. అప్పుడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలలో తమ తమ పదవులకు రాజీనామా లు చేయండి. తెలంగాణ గౌరవం కోసం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 8 మంది ఎం పి లు కలసి బి సి రిజర్వేషన్ల బిల్లు ను చట్టసభల్లో అమలు ఐయేవిధంగా బి జే పి ఎం పి లు, రాజ్యసభ సభ్యులు బలంగా తమ గళం విప్పి బి సి బిల్లు ఆమోదం పొందేవరకు పట్టు పట్టాలని ఆయన అన్నారు. బీ సీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేవ రకు కేంద్రము పై ఒత్తిడి పెంచాలని ఆయన కోరారు. లేదా అనాడు స్వరాష్ట్ర సాధన కోసం అందరూ ప్రజా ప్రతినిధులు రాజీనామాలు చేసి తమతమ నిబద్ధతను నిరూపించుకోవాలని ఆకాష్ నాయక్ తెలిపారు. ఇ టు కాంగ్రెస్, అటు బి జే పి పార్టీ లు కేవలం నాటకాలతో, డ్రామాల తో అమాయక బి సి లను మోసం చేసేందుకు ప్రయత్ని స్తున్నరని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా కల్లబొల్లి మాటలు అపి బి సి లకు న్యాయం చేయాలని చేయాలని ఉంటే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసనలు ఉద్యమాలు చేసి బిసిల హక్కుల కోసం గలమెత్తలని ఆయన అన్నారు. ప్రస్తుతం గల్లీలో కాదు డిల్లీలో బి సి ల హక్కుల కోసం ధర్నాలు రాస్తా రోకోలు నిర్వహించా లని ఆయన సూచించారు. ఇప్పటికీ బి సి నాయకులు డిల్లీలో పోరాటం చేయడానికి రంగములోకి రావాలని ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు.

# శంషాబాద్‌లో కాంగ్రెస్‌కి భారీ షాక్

***మొదటిపేజీ తరువాయి...***



తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ఆద్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు సుఖసంతోషాలతో వున్నారు. రైతు బంధు లాంటి పధకాలు ప్రజలో మంచి రోజులు తీసుకుని వచ్చాయని కొని యాడారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి అయోమయంలో పడవేసినద ప్రప్రజ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ లో రాబోయ్యేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చెక్కల చంద్రశేఖర్ పెద్దషాపూర్ గ్రామ మాజీ సర్పంచ్, ప్రమోద్ పటేల్–సొసైటీ డైరెక్టర్ ,కంకరి నరసింహ–సొసైటీ డైరెక్టర్ ,తాళపల్లి గణేష్ – మాజీ ఎంపిటిసి ,ఇస్రా నాయక్ – మాజీ సర్పంచ్ ,గొపాల్ నాయక్ – మాజీ ఎంపిటిసి ,బొద్దం నారాయణ యాదవ్ – మాజీ ఉప సర్పంచ్ ,కేశంపేట మహేష్ యాదవ్ – మాజీ ఉప సర్పంచ్, సురేష్ నాయక్ – మాజీ ఉప సర్పంచ్ 500 మంది అనుచరులు తదితరులు కార్యక్రమంలో పాల్గొంటారు.



# వాలీబాల్, క్రికెట్ కిట్లు అందజేత



మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 19) : మండలంలోని లోయపల్లి గ్రామంలో జనచైతన్య యువజన సంఘం సభ్యులకు అదే గ్రామానికి చెందిన ఈరమల్ల వెంకటేష్, ధనంజిలు వారి అన్న కీర్తి శేషులు రవీందర్ జ్ఞాపకార్థంగా వాలీబాల్, క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజ సేవలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశ నుండే నాయకత్వపు లక్షణాలు అలవర్చుకొని గ్రామానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు ఊరుపక్క లింగం, ఈరటి నవీన్, రాకేష్, శివ, హరినాథ్, పవన్, హరికృష్ణ, నాగరాజు, శివమణి, యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కిజ్ గూడ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు



యాచారం, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 19): యాచారం మండల కేంద్రంలోని మల్కిజ్ గూడ గ్రామంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం స్థాయిలో వాలీ బాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గత నాలుగు రోజులుగా పోటీ పడి గెలుపొందిన జట్లకు ఆదివారం బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు అందించారు. మొదటి బహుమతి చింతపట్ల జట్టు 20,016, రెండో బహుమతి పిసి తండా 10,016 రూపాయల నగదు బహుమతి కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా రాం రెడ్డి మాట్లాడుతూ... యువతను క్రీడా రంగం లో ప్రోత్సహించడం వల్ల శారీరిక ఆరోగ్యంతో పాటు, తమ నైపుణ్యాన్ని పెంచుకోవడానికి, చెడు మార్గాల వైపు దూరం ఉండడానికి, ఉద్యోగ అవకాశాలు పెంచుకోవడానికి దోహద పడతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడం శుభ పరిణామంగా పేర్కొన్నారు. మల్కిజ్ గూడలో టోర్నమెంట్ నిర్వహించిన, సహకరించిన అందరిని ఆయన అభినందించారు. మొదటి బహుమతి ప్రకటించిన మల్కిజ్ గూడ మాజీ ఉపసర్పంచ్ లింగారెడ్డి, రెండో బహుమతి ప్రకటించిన మాజీ ఎంపీటీసీ దేరంగుల శారద శంకర్ ముమ్ముందు యువత ను ఇలాగే ప్రోత్సహించి, వారి అభివృద్ధిలో, గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మల్లేష్, బోడ అబ్బయ్య, గౌరవరం వెంకటరెడ్డి, వరికుప్పల సుధాకర్,గుండెల్లి రాజశేఖర్, శంకర్, గడల జంగయ్య, రాఘవేందర్,మహేష్, కార్యక్రమ ఆర్గనైజర్లు మధు, సతీష్,గౌతమ్, సిద్ధు, యువకుల, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అకస్మాత్తుగా వ్యక్తి మృతి ఆర్థిక సహాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 19) : మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామానికి చెందిన దరువుల అంజయ్య(48), అనే వ్యక్తి ఆదివారం ఉదయం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం గత కొన్ని రోజుల క్రితం కొబ్బరి చెట్టు పైనుంచి కిందపడి నడుము, కాలుకు భలమైన గాయాలు కావడం జరిగింది. ఇటీవల అతను శరీరానికి ఇన్ఫెక్షన్ గురై అకస్మాత్తుగా ఆదివారం ఉదయం గ్రామంలని తన స్గృహంలో మృతి చెందాడు. విషయం స్థానిక నాయకులు శంకర్ ద్వారా తెలుసుకుని ఉప్పల చారిట్రబుల్ ట్రస్టు చైర్మెర్ ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికరి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు బాధిత కుటుంబ సభ్యులకు 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మృతునికి భార్య దరువుల లక్ష్మమ్మ, కుమారుడు రాజు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దరువుల శంకర్, మాజీ ఉపసర్పంచ్ షానమని నరేష్ రాజ్, ఈశ్వర్ గౌడ్, దరువుల రజనీకాంత్, రామచంద్రయ్య, గోపాల్, యాదయ్య, పాండు (బద్రి), దశరథం, నవీన్, మహేష్, వెంకటయ్య, రాములు, గణేష్, మహేష్ , సంపత్, విజయ్, కృష్ణ , చిన్న యాదయ్య, చిన్న రాములు, పెంటయ్య, లక్ష్మయ్య, తదితరులు పాల్గోన్నారు.

# కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించండి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఆదివారం బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ ను గెలిపించాలని కోరుతూ మల్కాజిగిరి సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ నాయ కులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాగంటి సునీత ఇద్దరు కుమార్తెలతో కలిసి బీఆర్ ఎస్ మల్కాజిగిరి నాయకులు షేక్ పేట్ డివిజన్ లోని శివాజీ నగర్, వినాయక్ నగర్ లో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి మరో మారు బీఆర్ఎస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మరో సారి జూబ్లీ హిల్స్ లో బీఆర్ ఎస్ గెలిస్తేనే, కాంగ్రెస్ ప్రభుత్వం మేల్కొని గ్రేటర్ లో అభివృద్ధి, ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేస్తుంద న్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంపుతో బీసీ-ఈ కి 12 శాతం అమలు చేయాలి

మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మొహ్మద్ వసీమ్

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 19):
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంపుతో ఆ రిజర్వేషన్‌లలో బీసీ-ఈకి 12 శాతం అమలు చేయాలని మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మొహ్మద్ వసీమ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీఎస్‌యంహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో బీసీ-ఈ వర్గానికి 12 శాతం రిజర్వేషన్ అమలుకు రాజ్యాంగ ప్రమాణాలు, సాచర్ కమిషన్ నివేదిక వెలుగులో న్యాయ పోరాటం ముదరుతుందన్నారు. రాజ్యాంగం ప్రకారం మాకు న్యాయం కావాలని అనే నినాదంతో ఈ ఉద్యమాన్ని తెలంగాణ నుంచి దేశ వ్యాప్తంగా విస్తరించేందుకు కృషి చేస్తుందన్నారు. 2005లో కేంద్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ రాజిందర్ సాచర్ కమిటీ, భారతదేశ ముస్లిం మైనారిటీల సామాజిక, ఆర్థిక, విద్యా స్థితిగతులపై విశ్లేషణ చేస్తూ పలు ముఖ్యమైన విషయాలను వెలుగులోకి తెచ్చిందన్నారు. ముస్లింలో దేశంలో అత్యంత వెనకబడిన సముదాయాల్లో ఒకటిగా గుర్తింపు పొందారన్నారు. వారు ఎస్సీ, ఎస్టీలు, ఇతర బీసీల కంటే వెనకబడిన పరిస్థితుల్లో ఉన్నారని స్పష్టం చేసిందన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ముస్లింల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉండటం, విద్య, ఆరోగ్యం, ఆర్థిక రంగాల్లో



అసమానతలు నివేదికలో వెల్లడైనట్లు పేర్కొన్నారు. 2004లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బీసీ-ఈ వర్గానికి 5 శాతం రిజర్వేషన్ కల్పించిన విషయం తెలిసిందే అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో రిజర్వేషన్ 4 శాతానికి తగ్గించబడిందన్నారు. ప్రస్తుతం తెలంగాణలో ఇదే అమలులో ఉందన్నారు. బీసీల్లోని జనాభా, ఆర్థిక స్థితి ఆధారంగా రిజర్వేషన్‌లు 42 శాతం వరకు పెంచి, అందులో బీసీ-ఈకి 12 శాతం కేటాయించాలన్నారు.

# క్రీడలు మానసిక-శారీరక ఉల్లాసానిస్తాయి: మాలోత్ నరేందర్

## వాలీబాల్ టోర్నమెంట్‌లో రాజబోల్లారం తాండా విజేత



మేడ్చల్, మేజర్ న్యూస్, (అక్టోబర్, 19):
ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రాజబోల్లారం తాండలో ఆదివారం వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో నాలుగు గ్రామాల జట్లు పాల్గొనగా, ఉత్కంఠభరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో రాజబోల్లారం తాండా జట్టు విజేతగా, సాయిదోనిగడ్డ తాండా జట్టు రన్నరప్‌గా నిలిచాయి.
విజేత జట్లకు బహుమతులు అందజేయడానికి హెచ్.ఎం. సమ్మి తిరుపతిరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు బి. నాగేశ్వర్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆటగాళ్ల ఉత్సాహాన్ని ప్రశంసిస్తూ యువతకు క్రీడల పట్ల ఆసక్తి పెంచేలా ప్రోత్సహించారు.
తరువాత మాట్లాడుతూ,.. వాలీబాల్ టోర్నమెంట్ నిర్వాహకులు మాలోత్ నరేందర్ తెలిపారు %-% "క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయి. ప్రతి యువకుడు క్రమం తప్పకుండా క్రీడల్లో పాల్గొనాలి. గ్రామస్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు యువతలో ఆరోగ్య చైతన్యాన్ని పెంచుతాయి" అన్నారు.
అలాగే భవిష్యత్తులో గ్రామంలో మరిన్ని క్రీడా టోర్నమెంట్లు నిర్వహించే దిశగా కృషి చేస్తానని, యువతకు అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తానని నరేందర్ తెలిపారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో భూక్యా మనోహర్, మాలోత్ భాను ప్రసాద్, బానోత్ శ్రీనివాస్, కేథావత్ దుర్గా ప్రసాద, మాలోత్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లాలో తహసీల్దార్‌ల బదిలీలు

## కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఉత్తర్వులు జారీ




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(అక్టోబర్ 19):
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రెవెన్యూ శాఖలో పరిపాలనా సౌకర్యార్థం పలు తహసీల్దార్‌ల బదిలీలు, కొత్త నియామకాలు చోటు చేసుకున్నాయి. జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, ఐఏఎస్ ఆదివారం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఈ మార్పులు తక్షణమే అమల్లోకి వచ్చాయి.

**కీసర మండలం:**
శామీర్‌పేట్ తహసీల్దార్ పి. యాదగిరి రెడ్డిను కీసర మండల తహసీల్దార్‌గా డిప్యూటేషన్ ఆధారంగా నియమించారు. పరిపాలనా సౌకర్యార్థం ఈ బదిలీ చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

**శామీర్‌పేట్ మండలం:**
శామీర్‌పేట్ నాయబ్ తహసీల్దార్ పి. సమ్మక్కకు శామీర్‌పేట్ తహసీల్దార్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుత అధికారుల బదిలీల నేపథ్యంలో ఆమె తాత్కాలికంగా బాధ్యతలు స్వీకరించున్నారు.

**ఘట్కేసర్ మండలం:**
కలెక్టరేట్ డీ సెక్షన్ సూపరింటెండెంట్‌గా పనిచేసిన చంద్రశేఖర్ను ఘట్కేసర్ మండల తహసీల్దార్‌గా బదిలీ చేశారు. కొత్త నియామకం అనంతరం ఆయన త్వరలో బాధ్యతలు స్వీకరించున్నారు.

**మేడిపల్లి మండలం:**
సిసిఎల్ఏ (చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్) కార్యాలయం నుండి డిపిఎస్ఎస్ కృష్ణ చైతన్యను మేడిపల్లి మండల తహసీల్దార్‌గా బదిలీ చేశారు. మండల పరిపాలనలో చురుకుదనం తీసుకురావడమే లక్ష్యంగా ఈ నియామకం చేసినట్లు అధికారులు వెల్లడించారు.

**మూడుచింతలపల్లి మండలం:**
సుచరితను మూడుచింతలపల్లి మండల తహసీల్దార్‌గా నియమించారు. స్థానిక పరిపాలనలో సమర్థవంతమైన సేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో ఆమె నియామకం చేపట్టారు.
ఇంతకుముందు కీసర తహసీల్దార్‌గా పనిచేసిన యు. అశోక్ కుమార్ ను కుత్బుల్లాపూర్ మండలానికి బదిలీ చేశారు. అలాగే, కలెక్టరేట్ హెచ్ సెక్షన్‌లో పనిచేసిన బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిను కాప్రా మండల తహసీల్దార్‌గా నియమించారు.
జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం, ఈ బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయి. సంబంధిత అధికారులు తమ కొత్త బాధ్యతలు స్వీకరించి, కలెక్టర్‌కు రిపోర్ట్ సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు.

# ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే దీపావళి కావాలి : కలెక్టర్ మను చౌదరి

- జాగ్రత్తలతో, సౌభ్రాతృత్వంతో ఆనందంగా పండుగ జరుపుకోండి : కలెక్టర్ సందేశం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ అక్టోబర్, 19):
దీపావళి పర్వదినాన్ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజలందరూ ఉత్సాహంగా, ఐక్యతతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి కోరారు. ఈ పండగ ప్రజల జీవితాల్లో సుఖశాంతులు, సంతోషం, సంపదలు నింపాలని ఆయన ఆకాంక్షించారు.

**దుష్టశక్తులపై దైవశక్తి విజయానికి ప్రతీక దీపావళి:**
సోమవారం జరగనున్న దీపావళి పండుగను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దీపావళి అనేది దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీక. ఈ పండగ మనలో ఉన్న చీకట్లను తొలగించి, మనసుల్లో వెలుగులు నింపుతుంది. అందరం సాత్వికత, సౌభ్రాతృత్వంతో దీపావళి జరుపుకుందాం" అని పేర్కొన్నారు. పిల్లల భద్రతకు పెద్దలు అప్రమత్తంగా ఉండాలి:
బాణసంచా వినియోగంలో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని తల్లిదండ్రులకు కలెక్టర్ సూచించారు. పిల్లలు పటాకులు వెలిగించే సమయంలో పెద్దలు పర్యవేక్షణలో ఉండాలని, భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. లక్ష్మీపూజతో పండుగ జరుపుకుందాం ః కలెక్టర్ ఆకాంక్ష దీపావళి రోజున లక్ష్మీదేవిని పూజించి కుటుంబ సమేతంగా ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకోవాలని కలెక్టర్ మను చౌదరి ప్రజలను కోరారు. పండుగ సందర్భంలో ప్రేమ, ఐక్యత, శాంతి వాతావరణం నెలకొని ప్రతి ఇంటిలో వెలుగులు పరచాలని ఆయన ఆకాంక్షించారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి..



కుల్చచర్ల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 19)
ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం కుల్చచర్ల మండల పోలీస్ స్టేషన్ లో చోటుచేసుకుంది. ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం దోమ మండల పరిధిలోని మల్లెపల్లి గ్రామానికి చెందిన దొడ్ల వెంకటయ్య (42) కుల్చచర్ల మండల పరిధిలోని బండవెల్లికచర్లలో ఓ పుట్టినరోజు వేడుకకు హాజరయ్యేందుకు వెళ్తున్న క్రమంలో మండల కేంద్రంలోని రైతు వేదిక సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడి తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య చెన్నమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# దీపావళి పర్వదిన శుభాకాంక్షలు

## తెలిపిన బాలగోని వెంకటేష్ గౌడ్



ఘట్కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 19) : దీపావళి పండుగ సందర్భంగా పోచారం మున్సిపాలిటీ ప్రజలకు టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి బాలగోని వెంకటేష్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. చీకటిని పారదోలే వెలుగుల పండుగగా దీపావళి ప్రత్యేకమైన ప్రాధాన్యం కలిగి ఉందని ఆయన పేర్కొన్నారు. హిందూ సంస్కృతిలో దీపావళి పండుగకు విశేషమైన స్థానం ఉందని వెంకటేష్ గౌడ్ తెలిపారు. ప్రజలు ఆనందంగా, ఐక్యంగా ఈ పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# అంతా మా ఇష్టం..!

- యథేచ్ఛగా టపాసుల విక్రయ దందా..పట్టించుకోని అధికారులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబరు 19):** దీపావళి పర్వదినం సందర్భంగా టపాసుల విక్రయ దందా కొనసాగుతోంది. అధికారులు మాముళ్లు దండుకొని యథేచ్ఛగా అనుమతులు ఇచ్చేస్తున్నారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. కొడంగల్‌లో దాదాపు 20-30 తాత్కాలిక దుకాణాలను ఏర్పాటు చేసి టపాసుల విక్రయాలు చేపడుతున్నారు. కొడంగల్‌తో పాటు నియోజకవర్గంలో ఇదే తరహాలో దందా సాగుతోంది. ప్రమాదకరమైన టపాసుల విక్రయానికి ముందుగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. విక్రయదారులు ఎలాంటి అనుమతులు లేకుండా తాత్కాలిక దుకాణాల ఏర్పాటుతో నిబంధనలు గాలికొదిలేస్తున్నారనే ఆరోపణలున్నాయి. దుకాణం ఏర్పాటు చేసిన ప్రతీ విక్రయదారుడి వద్ద సంబంధిత అధికారులు లైసెన్స్ తప్పనిసరిగా చెక్ చేయాల్సి ఉంటుంది. కానీ కొందరు లైసెన్స్ లేకుండానే యథేచ్ఛగా విక్రయిస్తున్నా.. అధికారులు ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోకపోవడానికి కారణం ఏంటోనని పలువురు ప్రశ్నిస్తున్నారు. టపాసుల దుకాణాల ఏర్పాటులో అగ్నిమాపక, పోలీసు, మున్సిపల్ అధికారుల నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. తాత్కాలిక దుకాణాలకు కూడా ఈ అనుమతులు తప్పనిసరి. వ్యాపారులు మాత్రం దుకాణాల ఏర్పాటులో నిబంధనలు తుంగలో తొక్కారు. బ్రాండెడ్ పేరుతో లోకల్‌మెడ్ టపాసులను ప్రజలకు అంటగడుతూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వెలువడుతున్నాయి.



**సామాన్య ప్రజలపై భారం**

అనుమతులు లేకుండా నిబంధనలు గాలికొదిలేసి దర్జాగా టపాసుల దుకాణాల ఏర్పాటుతో వ్యాపారులు ఇష్టానుసారంగా విక్రయాలు చేపట్టడంతో సామాన్య ప్రజలపై భారం పడుతుందని పలువురు వాపోతున్నారు. దీపావళి పండగ పూట మార్కెట్‌లో టపాసుల ధరల మోత మోగుతోంది. దుకాణాలకు అనుమతులు ఉన్నాయా, లేదా..? పరిశీలనతో పాటు ధరలను నియంత్రించాల్సిన అధికారులు మాముళ్ల మత్తులో పడి చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తుండటంతో సామాన్య ప్రజలపై భారం పడుతుందనే ఆరోపణలున్నాయి.

**టపాసుల విక్రయానికి నిబంధనలు**

వీధుల్లో, ఇళ్ల సమీపంలో బాణసంచా విక్రయించొద్దు. గ్రామ, పట్టణ శివారులోని ఖాళీ ప్రదేశాల్లో మాత్రమే తాత్కాలిక దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలి. దుకాణాల వద్ద అగ్నిమాపక వాహనం, ప్రతీ దుకాణం వద్ద 200 లీటర్ల సామర్థ్యం ఉన్న డ్రమ్ముల్లో నీటిని ఏర్పాటు చేసుకోవాలి. ఒక్కో దుకాణం వద్ద రెండు ఇసుక నింపిన బకెట్లు ఉంచుకోవాలి. 13 ఏళ్ల లోపు పిల్లలకు బాణసంచా విక్రయించొద్దనే నిబంధనలను పాటిస్తూ టపాసుల విక్రయానికి లైసెన్స్ కోసం సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అధికారులు దరఖాస్తు పరిశీలనతో ఆర్‌డీవో కార్యాలయానికి రెఫర్ చేస్తారు. అక్కడి నుంచి ఆయా మండలాల రెవెన్యూ, పోలీసు కార్యాలయాలకు పంపిస్తారు. నిబంధనలకనుగుణంగా ఉన్న దుకాణాలకు ఎన్‌వోసీ జారీ చేస్తారు. ఆ తర్వాతే బాణసంచా విక్రయాలు చేపట్టాల్సి ఉంటుంది.

## ప్రజా సేవలో ఆదర్శం: వజ్రేష్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్

### బోడుప్పల్‌లో శాలువాతో సన్మానం

### : కాంగ్రెస్ నాయకుల హాజరుతో వేడుక సందడిగా



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (అక్టోబర్, 19):** ప్రజా సేవలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించిన మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ 60వ పుట్టినరోజు వేడుకలు ఆదివారం బోడుప్పల్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తూముకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు వజ్రేష్ యాదవ్ నివాసానికి చేరుకుని శాలువా కప్పి సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టీఆర్ రవీందర్ గౌడ్, మన్నె మల్లేష్ యాదవ్, కంది నవీన్ రెడ్డి, మన్నె బిక్షపతి యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు. "ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటారు వజ్రేష్ యాదవ్",.. నాగేష్ యాదవ్‌ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్ మాట్లాడుతూ, "వజ్రేష్ యాదవ్ ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే ప్రయత్నం చేస్తారు. ఆయన ప్రజా సేవా దృక్పథం ప్రతి నాయకుడికి ఆదర్శం" అని పేర్కొన్నారు.




## వజ్రేష్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఘట్‌కేసర్ కాంగ్రెస్ శ్రేణులు



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (అక్టోబర్, 19):మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకల్లో ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఆదివారం బోడుప్పల్ లోని దేవి కన్వెన్షన్ లో జరిగిన ఈ వేడుకల్లో ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిండ్ల ముత్యాలు యాదవ్, బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, మాజీ సర్పంచ్ మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవరెడ్డి, నాయకులు ఉల్లి ఆంజనేయులు యాదవ్, బొక్క ప్రభాకర్ రెడ్డి, కొంతం అంజిరెడ్డి, అష్రాఫ్, సునీల్ తదితరులు పాల్గొని వజ్రేష్ యాదవ్ ను ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.





## టపాసులు కాల్చేటప్పుడు ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు ఎస్సై వెంకటేష్



ఆమనగల్లు మేజర్ న్యూస్ (అక్టోబర్ 19) దీపావళి పండుగ సందర్భంగా టపాసులు పేల్చే సమయంలో ఇతరులకు ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై వెంకటేష్ చెప్పారు. ఆదివారం ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ టపాసులు అమ్మే వ్యాపారస్తులు తమ దుకాణాలకు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ,దుకాణాలలో అధిక మొత్తంలో స్టాకు నిల్వ ఉంచొద్దని ఆయన చెప్పారు. ఇండ్ల ఆవరణాలలో పెద్ద పెద్ద శబ్దాల నిచ్చే టపాసులను కాల్చి ఇతరులకు ఎలాంటి ఇబ్బంది కలిగించవద్దని ఆయన పేర్కొన్నారు. రోడ్లపై ఇష్టానుసారంగా టపాసులు కాల్చి వాహనదారులు, పాదాచారులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. దీపావళి పండుగ అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.

# పేదల సంక్షేమ కాంగ్రెస్‌తోనే సాధ్యం

- బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పిస్తాం
- మహేశ్వరం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి
- బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన నాయకులు, కార్యకర్తలు



కందుకూరు, మేజర్‌న్యూస్( అక్టోబర్ 19): పేదల సంక్షేమ కాంగ్రెస్‌తో సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ఆదివారం కందుకూరు మండలం లేమూరు గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి వర్కింగ్ ప్రెసిడెంట్ రాణప్రతాప్‌రెడ్డి, మాజీ యూత్ అధ్యక్షులు డిల్లీ శ్రీధర్ ముదిరాజ్,గుల్వి జంగయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా కెఎల్‌ఆర్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామని హమీ ఇచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీసీ రిజర్వేషన్లు ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు స్థానిక ఎన్నికల్లో అవకాశం కల్పిస్తే బీజేపీ మాత్రం కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. గ్రామాలలోకి బీజేపీ పార్టీ నాయకులు ఎక్కడికక్కడ నిలదీయాలని కిచ్చెన్న ఆయా సంఘాలకు కోరారు. బీఆర్ఎస్ నుండి చేరిన వారిలో దప్పు పోచయ్య,యాచారం జంగయ్య, ముచ్చర్ల శ్యామ్, మంచాల ప్రశాంత్, దప్పు రాజ్‌కుమార్, బుట్టి మహిపాల్, చిన్నగళ్ల యాదగిరి,గుల్వి కృష్ణ,గంగెరి సురేష్, మంఖాల శ్రీకాంత్, జంగిలి వినయ్,దప్పు నవీన్, గంగెరి ప్రభుకిరణ్, జంగిలి సంపత్, రవితేజ్‌లు ఉన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, ఇందిరమ్మ కమిటీ మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, శివగల్ల యాదయ్య, పాండురంగారెడ్డి, శివగంగా దేవాలయ చైర్మన్ అలె కుమార్,మాజీ సర్పంచ్ బూసరమోని యాదయ్య, వరికుప్పల బాబు,సీనియర్ నాయకులు మంచాల భాస్కర్,ఎండి రహీమ్, అఖిల్ అహ్మద్, ఎలుక సుధాకర్‌రెడ్డి,గుల్వి దేవేందర్,బూసరమోని మల్లేష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా

### అన్ని విధాలుగా ఆదుకుంటాం : ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 19) : ఐరన్ ఇంజక్షన్ వికటించి మృతి చెందిన మహిళా కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే మల్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఆదివారం లింగంపల్లి గ్రామానికి చెందిన మృతురాలి కుటుంబ సభ్యులు స్థానిక నాయకులతో వెళ్లి ఎమ్మెల్యేను కలిసి న్యాయం చేయాలని కోరగా, స్పందించిన ఎమ్మెల్యే ఏడు నెలల గర్భిణి మానస మృతి చెందడం బాధాకరమన్నారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి రూ. 10 లక్షలు ఆర్థిక సాయాన్ని, ఇందిరమ్మ ఇళ్లు, మృతురాలి భర్త మధుకు ఔట్ సోర్సింగ్‌లో ఉద్యోగం కూడా వచ్చేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ సర్పంచ్ నూతనగంటి సదానందం, కాంగ్రెస్ నాయకులు పగడాల ప్రవీణ్, మంచిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, బూర కృష్ణ గౌడ్, పెర్క వినయ్ కుమార్, పంతంగి ప్రశాంత్, పగడాల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందు ఉండాలి

### నారాయణ స్కూల్ లో ఘనంగా వక్తృత్వ పోటీలు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 19):విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుండాలని నారాయణ స్కూల్ జి.ఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు అన్నారు. మిర్పేట్ నారాయణ ఐఐటి ఒలంపియాడ్ స్కూల్ లో శనివారం (వి పి) వనస్థలిపురం జోన్ విద్యార్థులకు వక్తృత్వ పోటీలు (ఎంఓసి) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణ స్కూల్ జి ఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థులు చాలా ఉత్సాహంగా, నిర్భయంగా తమదైన శైలిలో సత్తా చాటారు. ఈ సందర్భంగా జిఎం గోపాల్ రెడ్డి విద్యార్థులను ప్రశంసిస్తూ మనిషి మనసులోని బావ, వ్యక్తీకరణకు మాట ఉపయోగపడుతుందని, ఆ మాటలను అందంగా ఒక పద్ధతి ప్రకారం అనుకున్న అంశంపైన అల్లుకొని మాట్లాడితే అది ఒక మంచి ఉపన్యాసం అవుతుందని, ఉపన్యాస నైపుణ్యమే వక్తృత్వ కలగా రూపుదిద్దుకొని, ఉపాధి అవకాశాలను మన సొంతం చేస్తుందని అన్నారు. అనంతరం ఏజీఎం రవీంద్రబాబు మాట్లాడుతూ. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుండాలని అన్నారు. వక్తృత్వం అంటే మన ఆలోచనలను, అభిప్రాయాలను, స్పష్టంగా, సమర్థంగా ఇతరుల ముందు వ్యక్తపరచడం అని అన్నారు. ఈ పోటీలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, భయాన్ని అధిగమించి ధైర్యాన్ని, సంభాషణ నైపుణ్యాన్ని పెంపొందిస్తుంది అన్నారు. ఇలాంటి పోటీలు నారాయణ స్కూల్ లో




ప్రాథమిక స్థాయి నుండే అలవాడేలా పోటీలు, కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు షీల్డ్స్, మెడల్స్, ప్రశంస పత్రాలను అందజేసి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బాబ్జి, టెన్త్ ఇంచార్జ్ ముంతాజ్, హై స్కూల్ ఆర్ అండ్ డి శివరంజని, ఈ ఛాన్స్ ఆర్ అండ్ డి మహేశ్వరి, ఈ కిడ్స్ ఆర్ అండ్ డి మీనా, కోఆర్డినేటర్స్, సాఫ్ట్ స్కిల్స్ డిపార్ట్మెంట్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కూచిపూడి నృత్యం ప్రదర్శనలో ప్రశంసలు అందుకుంటున్న : సాన్వి పెచెట్టి

గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 19)వరల్డ్ కూచిపూడి వేడుకల సందర్భంగా సాన్వి పెచెట్టి కృష్ణా జిల్లాలోని నాట్య క్షేత్రమైన కూచిపూడిలో గురువు పేనబ్రోలు భావన సతీష్ ఆశీర్వాదంతో శనివారం అద్భుతమైన కూచిపూడి నృత్యం ప్రదర్శన ఇచ్చారు. చక్కని ఆహాభావాలను ప్రదర్శిస్తూ అందరిని ఆకర్షించుకోవడంతో . సాన్వి పేచెట్టి ని పలువురు గురువులు ప్రేక్షకులు అభినందించి శాలువాలతో సత్కరించారు.



# నిరుపేదల ఆరోగ్యసంరక్షణే ధ్యేయంగా ఐక్యతా ఉచిత వైద్య శిబిరాలు

- చల్లంపల్లిలో ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మొబైల్ హెల్త్ క్యాంపు విజయవంతం
- వ్యాధులను ముందస్తుగా గుర్తించి

### ప్రజల్లో తగిన జాగ్రత్తలు, నివారణపై అవగాహన కల్పించడమే లక్ష్యం :ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 19): పేదల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వన్ మెడి హబ్ సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఉచిత మొబైల్ హెల్త్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 4 హెల్త్ క్యాంపులు నిర్వహించగా 5వ క్యాంపును చల్లంపల్లిలో ఏర్పాటుచేసినట్లు ఆయన వివరించారు. కడ్తాల్ మండలం చల్లంపల్లి గ్రామంలో ఆదివారం ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హెల్త్ క్యాంపును ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా వన్ మెడి హబ్ వైద్యబృందం ఆధ్వర్యంలో చల్లంపల్లితో పాటు సమీప గ్రామాలకు చెందిన 300మందికి పైగా ప్రజలకు కిడ్నీ, గుండె, మూత్రపిండాలు, ఊపిరితిత్తుల వంటి అవయవ పరీక్షలతో పాటు రక్త, బిపి.



షుగర్ వంటి సాధారణ పరీక్షలు నిర్వహించి రిపోర్టులు అందజేశారు. ఈసందర్భంగా ఆయా పరీక్షల అనంతరం ప్రజల ఆరోగ్య స్థితిపై వైద్య నిపుణులు అవగాహన కల్పించి జాగ్రత్తలు వివరించారు. అనంతరం ఐక్యతా ఫౌండేషన్ ద్వారా సమకూర్చిన ఆర్గానిక్ హెల్త్ కిట్స్‌ను సుంకిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ నిరుపేద ప్రజల ఆరోగ్యం పరిరక్షణే ధ్యేయంగా ఐక్యతా ఫౌండేషన్ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి మారుమూల గ్రామంలో కూడా ఉచిత ప్రాథమిక వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో మొబైల్ హెల్త్ క్లినిక్ సేవలతో ప్రతి కుటుంబానికి అందుబాటులోకి వెళ్తున్నట్లు వివరించారు. చల్లంపల్లి గ్రామంలో మా 5వ క్యాంప్‌కు ప్రజలు పెద్ద



సంఖ్యలో తరలిరావడం ఆనందంగా ఉందని,ఇక్కడ దాదాపు 300 మంది వరకు ఉచిత రక్త పరీక్షలు నిర్వహించామని, అలాగే నిపుణులైన వైద్య బృందంతో వారికి తగిన సలహాలు సూచనలు అందిస్తూ ఆర్గానిక్ హెల్త్ కిట్స్ కూడ పంపిణీ చేశామని వివరించారు. ఐక్యతా ఫౌండేషన్ ద్వారా ఉచిత మొబైల్ హెల్త్ క్లినిక్ సేవలు కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా నిర్విరామంగా కొనసాగుతాయని సుంకిరెడ్డి వివరించారు. అనంతరం పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ తమ ఇరోగ్య పరిరక్షణకు దోహదం చేసే ఉచిత మొబైల్ హెల్త్ క్యాంపును ఏర్పాటుచేసిన ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘ వేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చల్లా సురేందర్ రెడ్డి,చల్లా మాధవ రెడ్డి, గోసుల తిరుపతి రెడ్డి, పర్వతాలుయాదవ్, నాయిని నరేందర్, చల్లా అమర్నాథ్ రెడ్డి, మాలే శ్రీశైలం గౌడ్, గడ్డం వెంకటేష్, మర్ల శ్రీశైలం యాదవ్, పోతుగంటి అశోక్, మాలే రాములు గౌడ్, ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు, వన్ మెడి హబ్ వైద్యబృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల సదర్ సమ్మేళనం ఘనంగా..
# సీఎంతో కలిసి పాల్గొన్న... వజ్రేష్ యాదవ్



మేడ్చల్,మేజర్ న్యూస్ (అక్టోబర్,19): యాదవుల ఐక్యతకు ప్రతీకగా నిలిచే సదర్ సమ్మేళనం శనివారం నగరంలోని ఇందిరా పార్క్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ప్రధాన అతిథిగా హాజరై యాదవ సమాజానికి శుభాకాంక్షలు తెలిపారు.

సదర్ ఉత్సవం యాదవుల "ఖదర్" అని, వారి గౌరవం, గర్వానికి ప్రతీక అని సీఎం పేర్కొన్నారు. యాదవ సమాజం రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని, ప్రభుత్వం వారి అభ్యున్నతికి కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు. యాదవుల వృత్తి, పశుసంవర్ధక రంగం అభివృద్ధి కోసం ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నామన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వెంట మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, పార్టీ నాయకులు, యాదవ సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. సమ్మేళన ప్రాంగణంలో దున్నపోతుల ప్రదర్శన, పశు విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల ప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, యాదవ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇందిరా పార్క్ పరిసరాలు యాదవ సంఘాల జెండాలతో, పశువుల అలంకరణలతో ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా యాదవులు తరలి వచ్చి ఉత్సాహంగా పాల్గొనడం విశేషం.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,.. "సదర్ ఉత్సవం కేవలం పశువుల ప్రదర్శన మాత్రమే కాదు ఽ ఇది యాదవుల ఐక్యత, గౌరవం, సమాజ బలాన్ని ప్రతిబింబించే ఉత్సవం. తెలంగాణ ప్రభుత్వం దీన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించడం పట్ల గర్వంగా ఉంది," అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ... "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో యాదవ సమాజానికి మరింత గుర్తింపు, అవకాశాలు రావడం ఖాయం," అని అన్నారు.

# కలల్ని రంగుల్లో అద్భుతంగా ఆవిష్కరించిన విద్యార్థులు

**● పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ వేదికగా రాష్ట్రస్థాయి డ్రాయింగ్ కాంపిటీషన్స్ ఘనంగా...**




**కీసర, మేజర్ న్యూస్ (అక్టోబర్, 19):** కీసర మండలంలోని అహ్మద్ గూడ పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో తెలంగాణ రాష్ట్రస్థాయి డ్రాయింగ్ కాంపిటీషన్స్ శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. పల్లవి విద్యాసంస్థల ఛైర్మన్, ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య ప్రేరణతో, డైరెక్టర్ సుశీల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ శ్రీలత చన్నాప్రగఢ ఈ వేడుకను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు.

రాష్ట్రవ్యాప్తంగా 16 విద్యాసంస్థల విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన

హైదరాబాద్ నగరంలోని నలుమూలల నుండి వచ్చిన 16 విద్యాసంస్థల విద్యార్థులు వివిధ వయసు వర్గాల్లో పాల్గొని తమ సృజనాత్మక ప్రతిభను రంగుల రూపంలో ప్రతిబింబించారు. చిత్రాల ద్వారా విద్యార్థులు తెలంగాణ సాంస్కృతిక వైభవం, పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి అందాలు వంటి సామాజిక సందేశాలను ఆకట్టుకునేలా చూపించారు.

**కళను పెంపొందించే వేదికగా "కల్టివేటింగ్ ఆర్ట్"**

కల్టివేటింగ్ ఆర్ట్ నిర్వాహకులు శ్రీధర్ రెడ్డి మరియు జ్యోతి సమన్వయకర్తలుగా వ్యవహరించి కార్యక్రమ విజయవంతం అయ్యేలా కీలక పాత్ర పోషించారు. ఈ పోటీల ద్వారా విద్యార్థుల్లోని చిత్రకళా ప్రతిభను వెలికి తీయడం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.



**విజేతలకు ఘన సత్కారం, ప్రశంసల వర్షం**

పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. చిన్నారుల ప్రతిభను చూసి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు చూపిన కళాత్మక ప్రతిభ పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచిందని నిర్వాహకులు అభినందించారు.

**సృజనాత్మకతకు సాక్ష్యంగా మారిన రంగుల రాగాలు**

చిత్రలేఖన ప్రాంగణం పిల్లల కలలు, ఆలోచనలు, రంగుల సమ్మేళనంతో నిండిపోయింది. ప్రతి చిత్రంలో ఒక సందేశం, ప్రతి విద్యార్థిలో ఒక కళాకారుడు మెరిసిన ఈ పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## పార్టీ పట్ల విశ్వాసం, ప్రజల పట్ల నిబద్ధతతో ముందుకు సాగుతున్న నాయకుడు
## వజ్రేష్ యాదవ్‌కు రామిడి విజయ్ రెడ్డి శుభాకాంక్షలు



**కీసర, మేజర్ న్యూస్ (అక్టోబర్, 19)**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా కీసర మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "వజ్రేష్ యాదవ్ పార్టీ పట్ల విశ్వాసం, ప్రజల పట్ల నిబద్ధతతో పనిచేస్తున్న నాయకుడు. ఆయనకు ఆరోగ్యం, ఆయురారోగ్యాలతో కూడిన సుఖశాంతిమయమైన జీవితం కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని తెలిపారు.

## ప్రతి ఇంటిలో వెలుగు, ప్రతి మనసులో ఆనందం నిండాలి
## టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



**మేడ్చల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 19):** దీపాల పర్వదినం సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రజలకు హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "దీపావళి అంధకారంపై వెలుగుల విజయానికి ప్రతీక. ఈ పండుగ ప్రతి ఇంటిని వెలుగులతో, ప్రతి మనసును ఆశలతో నింపాలని కోరుకుంటున్నాను. పేద, ధనిక తేడా లేకుండా అందరి జీవితాల్లో సుఖశాంతులు, సంతోషాలు వెల్లివిరియాలి. ఈ దీపాల పండుగ కుటుంబాల్లో ఐక్యత, స్నేహభావం పెంచుతూ కొత్త ఆశల దిశగా నడిపించాలి," అని తెలిపారు. "రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న ప్రయత్నాలు మరింత ఫలవంతం కావాలి. ఈ వెలుగుల పండుగ రాష్ట్ర అభివృద్ధికి,నియోజకవర్గ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే నూతన ఆరంభం కావాలని ఆకాంక్షిస్తున్నాను," అని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.

## దీపావళి పర్వదినం
## ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి
## - మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



**మేడ్చల్, మేజర్ న్యూస్ (అక్టోబర్, 19):** దీపావళి పర్వదినం సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ప్రజలకు హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ "అంధకా రంపై వెలుగుల విజయానికి ప్రతీక అయిన దీపావళి పర్వదినం ప్రతి ఇంటిలో ఆనందం, ఐక్యత, సౌభ్రాతృత్వం నింపాలని కోరుకుంటున్నాను. పేద, ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు, సంపదలు వెల్లివిరియాలని, ప్రజలందరూ సురక్షితంగా, సంతోషంగా దీపాల పండుగను జరుపుకో వాలని" ఎమ్మెల్యే మల్లారెడ్డి పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ... "రాష్ట్ర ప్రజల క్షేమం కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ఈ పర్వదినం ఆ శ్రేయోభిలాషా మార్గంలో మరింత వెలుగులు ప్రసరించాలి" అని ఆకాంక్షించారు.

## విద్యాసంస్థల తరలింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి
## జేఏసీ ఆధ్వర్యంలో కొడంగల్‌లో బైక్ ర్యాలీ



**కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 19):** కొడంగల్‌కు మంజూరైన మెడికల్, ఇంటిగ్రేటెడ్ గురుకులాలను ఇతర ప్రాంతాలకు తరలింపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కొడంగల్ అభివృద్ధి, పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ కోట్రికె లక్ష్మీనారాయణగుప్త, కో కన్వీనర్లు జి.సురేశ్‌కుమార్, రమేశ్‌బాబు అన్నారు. ఆదివారం కొడంగల్ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు జేఏసీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించి మాట్లాడారు. మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటెడ్ గురుకులాల ఏర్పాటుతో కొడంగల్ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని భావించిన ప్రజలు విద్యాసంస్థల తరలింపు నిర్ణయంతో నిరాశకు గురయ్యారన్నారు. విద్యాసంస్థలను ఇతర ప్రాంతాలకు తరలిస్తుంటే అధికార పార్టీ నాయకులు ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైనా విద్యాసంస్థల తరలింపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకునేలా ఒప్పించాలన్నారు. మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటెడ్ గురుకులాలతో పాటు మరిన్ని విద్యాసంస్థల ఏర్పాటుతో కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎం.గౌసన్, నవాజ్, ఆనంద్ లాహోటి, నందారం రాజేందర్, పవన్ లాహోటీ, సూర్యనాయక్, షాకీర్, రవినాయక్, భీమరాజ్, ఎరన్‌పల్లి శ్రీనివాస్, వెంకటయ్య, ప్రవీణ్, శివకుమార్, కిషన్‌సింగ్, చిన్నయ్య, పకీరప్ప, శ్రీనివాస్, దేవరాజ్, అరవింద్, పాండ్యనాయక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేను దాడి చేయలేదు-నాపై కుట్ర పన్నారు

● హైదరాబాద్ వాళ్లతో కలిసి హత్యాయత్నం... ● రాజకీయంగా ఎదుర్కోలేక బురదజల్లే ప్రయత్నం.. ● నాకు న్రేను దాడి చేయలేదు-నాపై కుట్ర పన్నారు...పాణహాని ఉంది● శ్రీధర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,తాజ్ హెూటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



**పూడూర్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 19):** రాజకీయంగా తనను ఎదుర్కోలేక బిఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని రాకంచెర్ల మాజీ సర్పంచ్ పెంటయ్య పేర్కొన్నారు.శనివారం పూడూర్ మండల పరిధిలోని రాకంచెర్ల గ్రామంలో జరిగిన సంఘటనపై స్పందిస్తూ దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం ఇష్టం లేక కొందరు తనపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఆదివారం మండల పరిధిలోని రాకంచెర్ల గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తనకు సర్వేనెంబర్ 74 పట్ట భూమి కలదని తెలిపారు. హైదరాబాద్ కు చెందిన శ్రీధర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,తాజ్ హెూటల్ వారితో కలిసి రాకంచెర్ల గ్రామానికి చెందిన బిక్య నాయక్,జంగయ్య వారి అనుచరులతో కలిసి తనపై, తన తమ్ముడిపై దాడి చేశారని తెలిపారు.నాకు సొంత భూమిలేదని కొందరి ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు.పట్టా పాస్ బుక్కులు మీడియా ముందు ఆధారాలతో ఉంచుతున్నానని తెలిపారు. గ్రామంలోని కొందరు. హైదరాబాదుకు చెందిన రియల్ వ్యాపారాస్తులకు తన పొలం నుండి దారి ఇవ్వనని ఖరాఖండిగా తేల్చి చెప్పారు. నాపై ఆరోపణలు చేసే వారి భూమి సర్వేనెంబర్ ఉందని అన్నారు.తన భూమి సర్వే నంబర్ 74లో ఉందని తెలిపారు.రాజకీయ కక్షతో తనపై దాడి చేశారని స్థానిక పిఎస్ లో ఫిర్యాదు చేశానని అన్నారు.రాజకీయంగా తనను ఎదుర్కోలేక బిఆర్ఎస్ నాయకులు తనపై వ్యక్తిగత జీవితాన్ని దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.పైన పేర్కొన్న శ్రీధర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి తాజ్ హెూటల్ యాజమాన్యం వారితో తనకు ప్రాణహాని ఉందని తనకు గాని తన కుటుంబానికి గాని ఏమైనా జరిగితే వారిపై చర్యలు తీసుకోవాలని మీడియా ముందు తెలిపారు.ఈ ముగ్గురు వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడానికి ను కోర్టు ఆశ్రయిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పరశురాం గోపాల్ ప్రేమ్ కుమార్ కిషన్ పరశురాం శ్రీశైలం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాతృభూమి సేవకు అవతరించిన సంస్థ ఆర్ఎస్ఎస్

## కుల్కచర్లలో ఘనంగా పథ సంచాలన్

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 19):** కుల్కచర్ల మండల కేంద్రంలోని ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పథ సంచాలన్ ఉత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్వయంసేవకులు కుల్కచర్లలో పురవీధుల గుండా కవత్ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ.. మాతృభూమి సేవ కోసం ఉద్భవించిన సంస్థ ఆర్ఎస్ఎస్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉన్న ఏకైక జాతీయ వాద సంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అన్నారు. డాక్టర్ కేశవరావు బలిరామ్ హెడ్గేవార్ ఆత్మ విశ్వాసంతో, దూరదృష్టితో ఆర్ఎస్ఎస్ అనే దారిదీపంతో మన జాతి ఆత్మను మేల్కొలిపి, జాతిని సంఘటితపరిచే శాశ్వత కార్యాన్ని ముందు ఉంచారని, 1925 లో ప్రారంభించబడిన ఆర్ఎస్ఎస్ జాతి ఐక్యతే లక్ష్యంగా, సమాజ, దేశ సేవ కోసం 100 సంవత్సరాలుగా పనిచేస్తూ ముందు కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల స్వయం సేవకులు పాల్గొన్నారు.














# కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన కలకొండ విక్రమ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 19): మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కలకొండ విక్రమ్ ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరినట్లు ఇర్విన్ మాజీ వార్డుసభ్యులు కొప్పుల శివరాజ్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు హైద్రాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, మిషన్‌భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, మాడ్గుల మాజీ జడ్‌పిటిసి పగడాల రవితేజ, ఇర్విన్ మాజీ సర్పంచ్ రాజమోని పుష్పలత జంగయ్యయాదవ్, మాజీ ఎంపిటిసి కొప్పుల తిరుపతమ్మవెంకటయ్యగౌడ్, బిఆర్ఎస్ నాయకుల సమక్షంలో కలకొండ విక్రమ్ బిఆర్ఎస్‌లో చేరగా ఆయనకు గులాభి కాండువా కప్పి కేటీఆర్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించినట్లు శివరాజ్‌గౌడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డుసభ్యులు ఈసం తుప్పలయ్యగౌడ్, పగడాల శ్రీశైలం,బిఆర్ఎస్ నాయకులు ఏరువ జార్జిరెడ్డి, పబ్బు యాదయ్యగౌడ్, బిఆర్ఎస్ యువజన విభాగం ఉపాధ్యక్షులు సురిగి శివ, నాయకులు బద్ది రాజు మామిడి వెంకయ్య, చిందుల అంజి తదితరులు పాల్గొన్నట్లు శివరాజ్‌గౌడ్ తెలిపారు.



## ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి సి.పి. జోషిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకుడు నాగులూరి సాయిబాబా



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీకి సంబంధించిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం సందర్భంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మరియు సికింద్రాబాద్ జిల్లా అధ్యక్ష పదవి నియామక ఇంచార్జ్ సి.పి. జోషిని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సాయిబాబా నాగులూరి శనివారం రోజున గాంధీభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి కొరకు తన ప్రొఫైల్‌ను సమర్పించారు. జిల్లా కాంగ్రెస్ కార్యకలాపాలు, పార్టీ జయాపజయాలు, ప్రభుత్వ పనితీరు మరియు క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలపరచడంపై ఇద్దరూ విస్తృతంగా చర్చించారు. సి.పి. జోషి సికింద్రాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమవంతు సహకారం అందిస్తామని, పార్టీకి నిబద్ధతతో పనిచేస్తున్న నాయకులకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది. పార్టీని బలపరచడంలో సాయిబాబా నాగులూరి కృషిని సి.పి. జోషి అభినందించారు.

## హైదరాబాద్‌లో 'అన్నపూర్ణే సధాపూర్ణే' - బ్లడ్ డొనేషన్ డ్రైవ్‌ను ప్రారంభించిన సి.బి. ఎన్ ఫోరమ్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: సి.బి. ఎన్ ఫోరమ్ ఆధ్వర్యంలో, ఎన్ .టి.అర్ ట్రస్ట్ సహకారంతో 'అన్నపూర్ణే సధాపూర్ణే' బ్లడ్ డొనేషన్ డ్రైవ్ ను నిజాంపేట్ లోని వెంకట సాయి ఎంక్లేవ్, వినాయక మండపంలో ఆదివారం నాడు శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమాన్ని లిఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ అదుసుమిల్లి శ్రీనివాసరావు , రాజకీయ విశ్లేషకులు, రాజేష్ అప్పాసాని, అంకమ్మ చౌదరి ముప్పా, తెలంగాణ కేటరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు, వసిష్ఠ శ్రీ లక్ష్మీ ,ఎం.డి గుమ్మడి కల్యాణ్ తదితర ప్రముఖుల సమక్షంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా సి .బి. ఎన్ ఫోరమ్ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు జెనెక్స్ అమర్ మాట్లాడుతూ %–% "ప్రతి ధాన్యాన్ని ఓ రైతు కథ చెబుతుంది %–% అది వారి చెమట, త్యాగం, ఆశల సంకేతం. అన్నం అనేది భూదేవి ఇచ్చిన పవిత్రమైన వరం. అందుకే మేము 'అన్నపూర్ణే సధాపూర్ణే' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. వివిధ ఈవెంట్‌ల నుంచి మిగిలిన ఆహారాన్ని సేకరించి, ఆహారం అవసరమున్నవారికి అందించడమే మా లక్ష్యం." అని తెలిపారు.దీంతో పాటు కమ్యూనిటీ రక్తదాన కార్యక్రమాన్ని కూడా ప్రారంభించినట్టు తెలిపారు. "ఒకచోట అన్నం వృథా అవుతుంటే, ఇంకోచోట ప్రాణాల కోసం ఓ బొట్టు రక్తానికి ఎదురు చూస్తున్నవారు ఉన్నారు. అందుకే తాము రక్తదాన డ్రైవ్‌ను కూడా ప్రారంభించాం." అని జెనెక్స్ అమర్ వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా సామాజిక బాధ్యతను మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకొని, సి.బి. ఎన్. ఫోరమ్ నిస్వార్థంగా సేవలందిస్తోందన్నారు.శ్రీ శ్రీ హోలిస్టిక్ హాస్పిటల్స్‌కు ప్రసూతి నిపుణురాలు డాక్టర్ అలూరి విజయలక్ష్మి, సిబియన్ ఫోరం వైస్ ప్రెసిడెంట్ శారద, జనరల్ సెక్రటరీ యడ్లపాటి రమేష్, కోశాధికారి దేవరకొండ ఆనంద్, మీడియా ప్రముఖులు టివి మూర్తి, సాంబశివరావు, ఏబియన్ వేంకట క్రిష్ణ , తెలుగువన్ యం.డి కంఠమనేని రవిశంకర్ తదితరులు ఉన్నారు.

# నాణ్యత, నమ్మకంతోనే మంచి వ్యాపారం

- యువత స్వయం ఉపాదితో ఉన్నతులుగా ఎదగాలి
- కాకా రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో జిట్టా రాజశేఖర్‌రెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃయువత ఉద్యోగాల కోసం ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వయం ఉపాధితో ఉన్నతులుగా ఎదగాలని ఎల్బీనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు జిట్టా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. నాణ్యత,నమ్మకంతో మంచి వ్యాపారం సాగుతుందని ఆ విధంగా యువత వ్యాపార రంగంలో మంచి సేవలు అందించాలని సూచించారు. వనస్థలిపురం నూతనంగా ఏర్పాటు చేసిన కాకా రెస్టారెంట్‌ను బిఆర్ఎస్ పార్టీ మన్సూరాబాద్ డివిజన్ నాయకులు జక్కిడి రఘువీర్‌రెడ్డితో కలిసి జిట్టా రాజశేఖర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. వినియోగదారులకు శుచి,శుభ్రతతో కూడిన నాణ్యమైన ఆహార పదార్థాలను అందించి మన్ననలు పొందాలని ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులు సాయి, శివలకు రఘువీర్‌రెడ్డి తెలిపారు.





దిల్ సుఖ్ నగర్ లో ఉమెన్స్ వరల్డ్ సాంస్కృతిక కార్యక్రమంలో చిన్నారులతో అతిథులు కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, పి సి సి కాంపెయిన్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గండి జగన్ యాదవ్ – హైదరాబాద్‌, మేజర్‌న్యూస్

## నకిలీ మద్యం వ్యాపారంలో నిండా మునిగిన చంద్రబాబు సర్కార్

### వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ విమర్శ.

సోమాజిగూడ/ మేజర్ న్యూస్ : ఆంద్ర ప్రదేశ్ రాష్ట్రం లో నీ నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యం లోని కూటమి ప్రభుత్వం నకిలీ మద్యం వ్యాపారం లో నిండా మునిగిపోయింది అని వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ విమర్శ తీవ్ర ఆరోపణలు చేశారు . శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు నాయకత్వంలోని ఏపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు."ఫేక్ ప్రభుత్వం.. ఫేక్ బాబు.. ఫేక్ లోకేష్ %–% ఇవే నేటి టీడీపీ పాలన ముఖచిత్రం గా ఉందన్నారు. కట్టు కథలు, పచ్చి అబద్ధాలు చెప్పడమే వీరి నిత్య కృత్యం గా తయారైందన్నారు. బాబు చేసిన కల్తీ మద్యం వ్యాపారం పాపాలను వైఎస్సార్సీపీపై మోపే ప్రయత్నం చేస్తున్నారనీ తీవ్రంగా స్పందించారు. ఎన్నికల ప్రచారం కోసం చేసే ఐవిఆర్ఎస్ కాల్స్‌ను కూడా నకిలీ మద్యం ప్రచారం కోసం వాడుతున్నారు," అని ఆయన విమర్శించారు.జోగి రమేష్ చంద్రబాబు ప్రభుత్వం నీ ప్రశ్నిస్తూ ం "నకిలీ మద్యం ఎక్కడ తయారయింది? ఎక్కడికి సరఫరా అయింది? ఎందుకు విచారణ చేయడం లేదు?" అన్నారు. "డైవర్షన్ కోసం చంద్రబాబు ప్రభుత్వం తమ పై అసత్య విమర్శలు చేస్తోందన్నారు. అద్దేపల్లి జనార్ధన్‌కు రెడ్ కార్పెట్ వేసింది టీడీపీ ప్రభుత్వమే. ఇప్పుడు ఆయనతో కుమ్మక్కయి డ్రామాలు ఆడుతున్నారు," అని ఆరోపించారు.అలాగే, "ఏ విచారణకైనా సిద్ధమే, కానీ ప్రభుత్వం స్పందించడంలేదు. జైలుకు పంపించి రాక్షసానందం పొందడం బాబుకు అలవాటు. దమ్ముంటే నాకు లై డిటెక్టర్ టెస్ట్ చేయండి. ప్రభుత్వం ఎక్కడికి రమ్మన్నా వస్తా," అని జోగి రమేష్ సవాలు విసిరారు.చివరగా ఆయన మాట్లాడుతూ ం "ఏపీలో మంచినీటి కుళాయిల కన్నా బెల్ట్ షాపులే ఎక్కువ. నారా వారి 'సారా పాలన'ను డోర్ డెలివరీ చేస్తున్నారు. ప్రజల జీవితాలను నాశనం చేస్తున్న ఈ పాలనపై ప్రజలు సమాధానం చెబుతారు," అని హెచ్చరించారు.

## జూబ్లీహిల్స్ బరిలో ఉద్యమకారుల ఫోరం

### 21న నామినేషన్ దాఖలు చేయనున్న ఇందర్ కుమార్



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : అన్ని రాజకీయ పార్టీలకు ఉద్యమకారుల ఆవేదనను తెలియజేయడానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున సీనియర్ ఉద్యమ కారుడు బందెల ఇందర్ కుమార్ ను బరిలో నిలుపుతున్నట్లు ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా స్వామి స్పష్టం చేశారు. ఈనెల 21న భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు చేస్తారని తెలిపారు. ఆదివారం బసీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గ్రేటర్ అధ్యక్షుడు గుండు దయానంద్, కన్వీనర్ జగన్ యాదవ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్ కొంతం యాదిరెడ్డి, రాష్ట్ర నాయకులు తాడూరి గగన్ కుమార్, వీరస్వామి, విష్ణువర్ధన్, జానకిరెడ్డి, నరేందర్ గౌడ్ లతో కలసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయడంలో వైఫల్యం చెందిందని, 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ ఇంతవరకు అమలుకు నోచుకోలేదని వారు ఆరోపించారు. అన్ని రాజకీయ పార్టీలు తెలంగాన ఉద్యమకారులను పూర్తిగా విస్మరించాయని, ఉద్యమమంలో పాల్గొనని వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో శివ కుమార్, రాజేందర్, భాను ప్రకాష్ రెడ్డి, నస్రీన్, మాణిక్యం, మోహన్చారి, జగన్ తదితరులు పాల్గొన్నారు